ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జనగామ
గురువారం 8 ఫిబ్రవరి 2024



మేడారం ట్రస్టు బోర్డు లేనట్టేనా?

» ఇప్పటివరకు ప్రకటన ఇవ్వని దేవాదాయశాఖ » తాత్కాలిక పునరుద్ధరణ కమిటీలకే అధికారుల మొగ్గు
» 2014, 2016, 2020, 2022 నాటి పరిస్థితులే పునరావృతం » ట్రస్ట్ బోర్డు లేకుంటే రూ.105కోట్ల పనులపై పర్యవేక్షణ లేనట్టే..

వరంగల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడారం మహాజాతర పనులను పర్యవేక్షించే ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై దేవాదాయశాఖ దృష్టి సారించటం లేదు. ఇప్పటికే ప్రభుత్వం మేడారం జాతరలో భక్తులు సౌకర్యాలు కల్పించేందుకు రెండు విడతల్లో రూ.105కోట్లు కేటాయించింది. ఈ నిధులతో జాతరలో చేపట్టే పనులను, ఆదివాసీ గిరిజన సంప్రదాయంలో జాతర జరిగేలా పర్యవేక్షించే ట్రస్టు బోర్డు ఏర్పాటు నియామకంలోనూ తాత్సారం చేస్తోంది. 14మంది సభ్యులతో ఏర్పాటు చేసే కమిటీ కోసం దేవాదాయశాఖ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై అధికారుల్లో కదిలిక లేకపోవటంతో 2014, 2016, 2020,2022 నాటి జాతర ఘటనలే పునారావృతం అవుతాయా అనే చర్చ సాగుతోంది. అయితే స్వయంగా మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగులోనే మేడారం జాతరకు ట్రస్ట్ బోర్డు ఏర్పాటులో జాప్యంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

మహాజాతరకు ట్రస్ట్ బోర్డు

మేడారం మహా జాతరకు ఆరు నెలల ముందే ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయటం ఆనవాయితీ. మహాజాతర అభివృద్ధి, ప్రభుత్వం మంజూరు చేసే నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు, జాతర సమయంలో బెల్లం, కొబ్బరికాయలు, భక్తుల క్యూలైన్లు తదితర వాటిని పరిశీలించి.. జాతర సాఫీగా సాగేందుకు ట్రస్ట్ బోర్డు సభ్యులు కృషి చేస్తారు. గతంలో 9మందితో ఉండే ఈ ట్రస్ట్ బోర్డులో సభ్యుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 2018 మహాజాతరలో ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడితోపాటు 14మంది సభ్యులు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఎక్స్ ఆఫీషియో సభ్యుడిగా నియమించారు. దీంతో కమిటీ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఆ తరువాత 2020, 2022 జాతరలకు ట్రస్ట్ బోర్డుకు బదులుగా పునరుద్ధరణ కమిటీని నియమించారు. ఈ కమిటీలో కూడా 15మందికి చోటు కల్పించారు. అధికార పార్టీ నేతల ప్రతిపాదనలకే దేవాదాయశాఖ ఆమోదం తెలపడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ ట్రస్ట్ బోర్డు కోసం దేవాదాయశాఖ జాతరకు ఆరు నెలల ముందే నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. ఈ నోటిఫికేషన్ వెలువడిన తరువాత 20రోజుల్లో ట్రస్ట్ బోర్డు ప్రకటించాలి. కానీ, ఇప్పటివరకు ట్రస్ట్‌బోర్డు ఏర్పాటులో కదిలిక లేదు. మహాజాతర సమీపిస్తుండటంతో ట్రస్ట్‌బోర్డు ఏర్పాటుపై అధికారులు చొరవ చూపకపోవటం విమర్శలకు దారితీస్తోంది.

ట్రస్ట్ బోర్డు లేకుండానే..

పదేళ్లకాలంలో ఐదు జాతరలు రాగా, వీటిలో నాలుగు జాతరలకు ట్రస్ట్ బోర్డు కమిటీ లేకుండానే నిర్వహించారు. గతంలో అధికారపార్టీ నేతల్లో కమిటీపై ఆధిపత్యం కోసం కొట్లాడి.. కమిటీనే లేకుండానే జాతర నిర్వహించి విమర్శలు ఎదుర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి వన-జన జాతర February 21-24 2024

2014లో మహా జాతరకు ట్రస్ట్ బోర్డు కమిటీ ఎంపికలో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాల ఏర్పడ్డాయి. దీంతో కమిటీ నియామకం జరగలేదు. దీంతో గద్దెల వద్ద సమ్మక్క-సారలమ్మల ప్రసాదం (బెల్లం) పంపిణీలో, తలనీలాల సేకరణ, క్యూలైన్‌ల ఏర్పాటు, కొబ్బరికాయల అమ్మకం, గద్దెల వద్ద బెల్లం తొలగింపు తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. 2016లో అయితే టీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న విభేదాల వల్ల ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయలేదు. మూడు నెలల ముందు జాతర పునరుద్ధరణ పేరుతో ఓ కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో జాతర పనులపై పర్యవేక్షణ, భక్తుల సౌకర్యాల కల్పనలో ఇబ్బందులు తలెత్తాయి. అయితే 2018లోమాత్రం కాక లింగయ్య చైర్మన్‌గా ట్రస్ట్ బోర్డును మూడు నెలల ముందే నియమించారు. ఆ తరువాత మళ్లీ అదే కథ పునారావృతం అయింది. 2020, 2022 మహజాతరలకు రాజకీయాల అడ్డు రావటంతో పునరుద్దరణ కమిటీలతో జాతరను మమ అనిపించారు. ప్రస్తుత మహాజాతరకు కూడా పునరుద్ధరణ కమిటీతో మమ అనిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది.

కమిటీ ఏర్పాటయ్యేనా..?

ఈసారి కూడా ట్రస్ట్ బోర్డు నియమించే పరిస్థితులు కనిపించటం లేదనే టాక్ వినిపిస్తోంది. మహాజాతరకు మరో 14రోజుల సమయమే ఉంది. ఈ నేపథ్యంలో కమిటీ నియామకం ఎప్పుడు జరుగుతుందనే చర్చ సాగుతోంది. ఇప్పటివరకు దేవాదాయశాఖ నుంచి ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు. కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసి... ఆసక్తి ఉన్న సభ్యుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. అనంతరం 20 రోజుల్లో కమిటి ప్రకటించాల్సి ఉంది. కానీ, మహాజాతరకు 14 రోజుల సమయమే ఉండటం.. దేవాదాయశాఖ నుంచి కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ వెలువడకపోవటం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈసారి కూడా 2014, 2016, 2020, 2022 తరహాలోనే మేడారం మహాజాతరకు కమిటీ లేకుండానే అభివృద్ధి కమిటీనో..

» మిగతా 7వ పేజీలో..

ఏటా.. అదే తీరు..

» మేడారం భక్తులకు తప్పని పాట్లు
» ప్రతీ జాతరలోనూ అవే సమస్యలు
» మౌలిక వసతులపై చిన్నచూపు

7



సమ్మక్కగుడిలో గద్దెను అలంకరిస్తున్న పూజారుల కుటుంబసభ్యులు

మహా జాతరకు తొలిపూజ

» గుడిమెలిగే పండుగతో గిరిజన కుంభమేళాకు అంకురార్పణ
» మేడారానికి భారీగా తరలొస్తున్న భక్తులు

మేడారం, ఫిబ్రవరి 7: తెలంగాణ గిరిజన కుంభమేళ.. మేడారం మహాజాతరకు అంకురార్పణ జరిగింది. గుండెమెలిగే పండుగతో వడ్డెలు (పూజారులు) తొలిపూజ చేశారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు ప్రారంభ సూచికగా జరిగే ఈ వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. సనాతన ఆచారం ప్రకారంగా తొలి పూజగా భావించే ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల పూజా మందిరాలను శుద్ధి చేసి.. పైకప్పును గుట్టగడ్డితో కప్పారు. దీనినే గుడిమెలిగే పండుగా పేర్కొంటారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలోని మేడారంలో సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ గుడులు, ఏటూరునాగారం మండలం కొండాయిలో గోవిందరాజులు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్లలో పగిడిద్దరాజుల గుడుల్లో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తలపతుల ఆధ్వర్యంలో వడ్డెలు సంప్రదాయ పూజలు చేసి దీపధూప నైవేద్యాలు సమర్పించారు. దీనికి ముందు వేకువజామున పూజారులు, కుటుంబ సభ్యులు ఇళ్లను శుద్ధి చేశారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించారు. కఠోర ఉపవాసాన్ని పాటించిన వడ్డెలు కాళ్లకు చెప్పులు లేకుండానే గుట్ట గడ్డిని సేకరించి డోలు వాయిద్యాల నడుమ గుడుల వద్దకు చేర్చారు. గుడులపై పాత కప్పును తొలగించి కొత్త గడ్డితో కప్పారు. మహిళలు అటవీ ప్రాంతం నుంచి పుట్ట మట్టిని సేకరించి పూజా మందిరాల్లో ఉన్న తల్లి గద్దెను అలికి ముగ్గులతో అలంకరించారు. మహాజాతరకు తొలిపూజగా ఈ కార్యక్రమాలు జరగ్గా ఈనెల 14న (బుధవారం) మండమెలిగే పండగ జరగనుంది.


 ఆ రోజు మేడారానికి నలువైపులా ద్వారబంధనాలు, రక్షా తోరణాలు కట్టి మహాజాతర నిర్విఘ్నంగా జరగాలని, వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులు క్షేమంగా గమ్యస్థానాలు చేరాలని వడ్డెలు వేడుకుంటారు. ఇక జాతరకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో మేడారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలొచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి.. కల్యాణకట్టల వద్ద తలనీలాలు సమర్పించారు. వనదేవతలకు ఎత్తు బంగారం (బెల్లం), పూలు, పండ్లు, చీర, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ సమర్పించారు. బుధవారం సుమారు 2లక్షల మంది తల్లులను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మేడారం పరిసరాలు భక్తజనంతో కిటకిటలాడాయి.



ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే

» కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు
» అక్రమ కేసులు పెడితే రెట్టింపు గుణపాఠం చెబుతాం
» కాంగ్రెస్ హామీలపై గ్రామాల్లో చర్చ పెట్టాలి
» ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం బీఆర్ఎస్‌దే
» జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, హరీశ్‌రావు

జనగామ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బీఆర్ఎస్ పార్టీకి కేవలం స్పీడ్ బ్రేకర్ లాంటిదేనని, తిరిగి వేగాన్ని పుంజుకుంటామని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. జనగామ మండలం పసరమడ్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు పెట్టి బెదిరించాలని కాంగ్రెస్ చూస్తోందని, కార్యకర్తలు ధైర్యంతో ముందుకు పోవాలని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. భవిష్యత్తులో అంతకు రెట్టింపు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ధోఖాబాజీ పార్టీ

కాంగ్రెస్ పార్టీ ధోఖాబాజీ పార్టీ అని హరీశ్‌రావు విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ, రూ.4 వేల పింఛన్, రైతులకు బోనస్, 24 గంటల కరెంట్, నిరుద్యోగ భృతి అంతా ధోఖా మాటలేనని దుయ్యబట్టారు. ఆ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్ వచ్చే లోపే ఆరు హామీలకు సంబంధించి జీవో జారీ చేయాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో గతంలో 96 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉత్పత్తి కాగా ప్రస్తుతం 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇది సాధ్యమైందా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎరువులు కొరత ప్రారంభమైందని, ఎరువుల కోసం చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చిందని అన్నారు.

కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతోంది: కడియం శ్రీహరి

ఎన్నికైన ఏడాదిలో ఏ ప్రభుత్వ గ్రాఫ్ అయినా పెరుగుతుందని, కానీ అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. కాంగ్రెస్ హామీలను చూసి ఏదో జరుగుతుందని ప్రజలు భావించారని అన్నారు. హామీలను అమలు చేయకుండా ప్రజాపాలన, శ్వేతపత్రాల పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పార్టీ అధికారంలో లేదని కార్యకర్తలు పక్కచూపు చూడొద్దని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్‌దే అధికారమని అన్నారు.

కాంగ్రెస్‌లో కొట్లాటలు: మాజీ మంత్రి ఎర్రబెల్లి

కాంగ్రెస్ పార్టీలో ఒకరితో ఒకరు తగదా పెట్టుకొని బజార్లో పడే పరిస్థితి వస్తుందని, అప్పటి దాకా బీఆర్ఎస్ కార్యకర్తలు ఓపిక పట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. ఎన్టీఆర్ అంతటి నేతకే ఓటమి తప్పలేదని, తర్వాత జరిగిన ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారని, బీఆర్ఎస్‌కు కూడా అలాంటి విజయం పునరావృత్తం అవుతుందని జోస్యం చెప్పారు. కేంద్రానికి భయపడి కృష్ణా నది ప్రాజెక్టులకు అప్పజెప్పిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు.

నియోజకవర్గానికే నా వేతనం: ఎమ్మెల్యే పల్లా

ఐదేళ్ల పాటు తనకు వచ్చే ఎమ్మెల్యే వేతనంతో పాటు నియోజకవర్గానికి వచ్చే ప్రతీ రూపాయిని నియోజకవర్గ అభివృద్ధికే ఖర్చు చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని కచ్చితంగా నెరవే రుస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం పడిన ట్లుగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ పార్టీ తరఫున కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. గతంలో జనగామ జిల్లాలో 80 శాతం చెరువుల్లో నీళ్లు ఉండగా ప్రస్తుతం 20 శాతం చెరువుల్లో కూడా లేవని అన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగి రిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జనగా మ మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జడ్పీ చైర్‌ప ర్సన్ భాగ్యలక్ష్మీ, జనగామ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధి లింగం, నాయకులు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, పెద్ది రాజిరెడ్డి, పసుల ఏబెల్, గద్దల నర్సింగరావు, మేకల కళింగరాజు, బండ యాదగిరిరెడ్డి, నిమ్మ తి మహేందర్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

జనగామలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 7: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం సెషన్‌లో జనరల్, వొకేషనల్ విద్యార్థులతో కలిపి 551 మందికి గాను 520 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 427 మంది విద్యార్థులకు 412 మంది హాజరయ్యారు. మొత్తం 978 మంది విద్యార్థులకు 932 మంది (95.29%) విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో భైరి శ్రీనివాస్ తెలిపారు. కాగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కొడకండ్ల మోడల్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను డీఐఈవో బి.శ్రీనివాస్, డెక్‌సభ్యులు ఆంజనేయరాజు సందర్శించారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ! నా క్లయింట్ అయిన శ్రీ కటకం బుచ్చిలింగం, తండ్రి : కీ.శే. కటకం చంద్రయ్య, సాకీన్ శివునిపల్లి గ్రామం, స్టేషన్ ఘన్‌పూర్ మండలం, జనగాం జిల్లా గారలు స్వంత ప్రాపర్టీ అయిన సర్వే నెంబరు 257/A/1లో గల 0.21 గుంటలకు పట్టేదారు. ఇట్టి భూమిలో కొందరు వ్యక్తులు 240 చ॥గ॥ స్థలముతో అక్రమ నిర్మాణం చేసి గ్రామ పంచాయితీ నుండి ఇ.నెం.1-130/3/4 నెంబరు శ్రీ మహంకాళీ విజయ్ కుమార్, తండ్రి : కీ.శే. వెంకటేశ్వర్లు పేరున పొందినారు. కావున నా క్లయింట్ చట్టరీత్య సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబోవుచున్నారు. ఇట్టి ఇంటిపైన ఎవరు ఎలాంటి లావాదేవీలు, బ్యాంక్ ఋణాలు, కుదవ పెట్టుట, అగ్రిమెంట్లు ఏర్పరచుకొనకూడదు. ఏర్పరచినచో చెల్లనేరవు. మరియు తద్వార వచ్చు పరిణామములకు మీరు బాధ్యులు కాగలరు.

తేది : 07-2-2024 జనగామ జిల్లా.

సం/- చకిలం ఉపేందర్ బి.కామ్.బి.ఎల్.
అడ్వకేట్
ఇ.నెం.8-3-106, గిర్మాజీపేట, వరంగల్.
సెల్ : 9848072264

PM SHRI KENDRIYA VIDYALAYA
Kadipikonda, Warangal - 500603

WALK - IN - INTERVIEW

Eligible and interested Candidates may attend Walk-in-Interview for preparation of a Select Panel of Contractual Staff for Academic Session 2024-25, as per the schedule and Posts given below.

Date : 15-02-2024 at 8:30 AM - PGT (All Subjects), TGT (All Subjects,) PRTs, Sports Coach, Special Educator, Computer Instructor, Academic Counsellor.

Venue : **PM SHRI KV WARANGAL, KADIPIKONDA.**
For futher details visit : **https://warangal.kvs.ac.in/**

Sd/- Principal

మృత్యు దారి!

» రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరిని బలిగొన్న విధి
» ఒక్కరోజు తేడాతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి
» కొత్తపల్లిలో విషాదం



శ్రీకాంత్ (ఫైల్)



నర్సయ్య (ఫైల్)

లింగాలఘణపురం, ఫిబ్రవరి7: ఆ కుటుంబాన్ని విధి వెంటాడి.. వేటాడింది. నిమిషాల వ్యవధిలోనే ఉమ్మడి కుటుంబానికి చెందిన ఇద్దరితో చెలగాటమాడింది. ఒక్కరోజు తేడాతోనే ఇద్దరి ప్రాణాలను రోడ్డు ప్రమాదం రూపంలో బలితీసుకుంది. ఈ విషాదగాథ లింగాలఘణపురం మండలం కొత్తపల్లి గ్రామాన్ని దుఃఖసాగరంలో ముంచేసింది. వివరాల్లోకెళితే.. కొత్తపల్లి గ్రామానికి చెందిన మరాఠి నర్సయ్య(68) వ్యవసాయ పరికరాల కోసం తన భార్య లక్ష్మితో కలిసి మోపెడ్‌పై ఈనెల 5న జనగామకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో జనగామ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో తన భార్యను అక్కడే దించి కాలినడకన రోడ్డుదాటమని చెప్పి తను మోపెడ్‌పై రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సయ్య తీవ్రంగా గాయపడటంతో కుటుంబసభ్యులు హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన జరిగిన కొద్ది నిమషాల వ్యవధిలోనే నర్సయ్య తమ్ముడి కుమారుడు మరాఠి శ్రీకాంత్(26)ను యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలో క్రూజర్ బలంగా ఢీకొట్టింది. తను దొడ్ల డెయిరీ పరిశ్రమలో డేటా ఎంట్రీఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా కొలనుపాలక నుంచి ఆలేరు వైపు బైక్‌పై వస్తుండగా ఆలేరు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో శ్రీకాంత్‌ను స్థానికులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వీరిద్దరిలో శ్రీకాంత్ ఈనెల 6న మృతిచెందగా నర్సయ్య ఈనెల 7న కన్నుమూశారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఒక్క రోజు వ్యవధిలోనే మృతి చెందడం పట్ల బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ప్రజలు మెచ్చుకునేలా మార్పు కనిపించాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 7: ప్రజలు మెచ్చుకునేలా ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో మార్పు కనిపించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ఆయన స్థానిక రైతు వేదికలో పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులతో ఘన్‌పూర్ పట్టణం ఆధునికీకరణకు చేబట్టాల్సిన పనులు, అనుసరించాల్సిన విధివిధానాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఘన్‌పూర్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేబట్టాలని సూచించారు. సర్వీసురోడ్డు ఆనుకొని కొందరు ఇంటి మెట్లను, ర్యాంపులను నిర్మిస్తున్నారని, వాటివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని, డ్రెయినేజీ సిస్టమ్ అస్తవ్యస్తంగా ఉందని, ఘన్‌పూర్-శివునిపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన నిత్యం చెత్తా చెదారం ఉంటోందని వీటిపై చర్యలు చేపట్టాలని అన్నారు. గతంలో ఆర్టీసీ డిపోకు కేటాయించిన స్థలంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను ఆపివేయాలన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి కింది సీసీ వేయాలని, నాణ్యత గల డివైడర్‌ను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఘన్‌పూర్, శివునిపల్లి గ్రామాల కూరగాయల మార్కెట్లను ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఏర్పాటు చేయాలని, సర్వీసు రోడ్లపైన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను వేరే ప్రదేశాలకు మార్చాలని, ఘన్‌పూర్ బస్టాండ్ అవరణలో, శివునిపల్లి ట్రాక్ దిగువన కమ్యూనిటీ టాయిలెట్స్‌ను నిర్మించాలని సూచించారు. దేవాదుల రిజర్వాయర్ దిగువన గల పంటకాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మరో పది పదిహేను రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఈలోగా అధికారులు వెంటనే పనులకు ఎస్టిమేషన్స్ సిద్ధంచేసి పనులు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసం రామ్మూర్తి, డీపీవో రంగాచారి, ఆర్అండ్‌బీ ఈఈ హస్సేన్, డీఈ రాజగోపాల్, ఏఈలు యాసర్, నరేష్, రామకృష్ణ, ఈవో సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, గాడెపాక బాబు, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, రజాక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి


ప్రారంభమైన పారిశుధ్య వారోత్సవాలు

పాల్గొన్న అధికారులు- పరిశుభ్రతపై సూచనలు

వివరాలు 8లో..



రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర: 150/- 100/-) 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర: 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30
శ్రీలక్ష్మి 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.45

VALENTINE TEDDY DAY
ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 110/- 80/- 50/-
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
(టికెట్ ధర : 110/- 80/- 50/-

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	మూవీటైమ్ - అమీర్‌పేట
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	మ్యాక్స్ స్కైలాబ్ - సనత్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
జిఎస్ఎమ్ - మదీనగూడ	మంత్రామాల్- అత్తాపూర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సుధా - శాలిబండ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
గలేరియా - పంజాగుట్ట	ఏషియన్ రాధిక - కాప్రా
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	జె.పి.సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
అట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ఎస్2 నోమ - మల్లాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
మీరజ్ సినిమాస్ - బాలానగర్	షా షహెన్‌షా - చింతల్
మీరజ్ సినిమాస్ - చందానగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
లక్ష్మీనరసింహ - మియాపూర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి

పివిఆర్ ఎస్2 ఎ/సి - వరంగల్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్	తిరుమల 70 - సూర్యాపేట
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	తిరుమల 70ఎంఎం - ఖమ్మం	దీప్తి 70 - నిజామాబాద్
తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 - గద్వాల్	విద్యా సినీప్లెక్స్ ఎ/సి - మిర్యాలగూడ
జెమిని ఎ/సి - మంచిర్యాల	విష్ణురాం 70ఎంఎం - కోదాడ	మీరజ్ సినిమాస్ - రాయచూర్
శ్రీనివాస్ ఎ/సి - కరీంనగర్	జిహెచ్ఆర్ 70ఎంఎం - కోదాడ	మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTERS

గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి

సుబేదారి, ఫిబ్రవరి 7: గుండెపోటుతో వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులోనే వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి హనుమకొండ బస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. ఆర్టీసీ అధికారుల కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గడ్డం దామోదర్(50) గీత కార్మికుడు. దామోదర్ ఏటూరునాగారంలో బంధువులకు సంబంధించిన ఓ ఫంక్షన్ ఉంటే బుధవారం ఉదయం వెళ్లాడు. తిరిగి ఏటూరునాగారం నుంచి హనుమకొండ బస్‌స్టేషన్‌కు రావడానికి రాత్రి 7గంటల సమయంలో బస్సు ఎక్కాడు. రాత్రి 10గంటల సమయంలో బస్సు హనుమకొండ బస్‌స్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణికులందరూ బస్సు దిగి వెళ్లిపోగా దామోదర్ బస్సు లోనే కూర్చుని ఉండడంతో బస్సు కండక్టర్ వెళ్లి పరిశీలించగా దామోదర్ ఎటూ కదలలేని స్థితిలో ఉన్నాడు. వెంటనే ఆర్టీసీ అధికారులు అంబులెన్స్‌కు ఫోన్ చేయగా అంబులెన్స్‌లో ఉన్న డాక్టర్ దామోదర్‌ను పరిశీలించి గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న దామోదర్ భార్య మహాలక్ష్మి, కుమారుడు, కూతురు అల్లుడు వచ్చి బోరున విలపిస్తూ దామోదర్ మృతదేహాన్ని తీసుకెళ్లారు.


బస్సులో మృతి చెందిన దామోదర్

290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

హసన్‌పర్తి, ఫిబ్రవరి 7: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను బుధవారం రాత్రి హసన్‌పర్తి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌పర్తి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా బుధవారం రాత్రి ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానం వచ్చిన లారీని తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 290 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం బస్తాలు ఉన్నాయి. వెంటనే లారీని అదుపులోకి తీసుకున్నారు. లారీ వెంట ఉన్న చినిగిరి సమ్మయ్య, మౌటం వీరయ్య, మౌటం మధుకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద ఉన్న లారి, టూ వీలర్, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుచనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐలు దేవేందర్, రమేశ్, ఎస్సైలు రియాజ్, అశోక్, కానిస్టేబుల్ ప్రకాశ్ సిబ్బంది ఉన్నారు.

టిప్పర్‌ను ఢీకొన్న కారు - ఇద్దరి మృతి

శంకరపట్నం, ఫిబ్రవరి 7: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో కరీంనగర్-వరంగల్ హైవేపై బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కరీం నగర్ నుంచి హనుమకొండవైపు వెళ్తున్న కారు కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన నిలిపి ఉన్న టిప్పర్‌ను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న హనుమకొండకు చెందిన తాళ్లపల్లి కొంరమ్మ(68), కరీంనగర్‌కు చెందిన నీర్ల ప్రభాకర్ (58) అక్కడికక్కడే మృతి చెందారు. తాళ్లపల్లి సదానందం, తాళ్లపల్లి గీతలకు తీవ్ర గాయాలయ్యాయి. గీత పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మృతుడు ప్రభాకర్ భార్య సబిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఆగి ఉన్న టిప్పర్‌కు పార్కింగ్ లైట్లు వేయకపోవడంతోనే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.


రేపే బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 ఎం ఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ	తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	ముక్తాఎ2లక్ష్మి ఎ/సి - శంషాబాద్
భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల	నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్

SUPER HIT నేడే చూడండి




ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటేదాన్ 11.15am



ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35,7.35,10.30 | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15,7.20,10.20
సత్యం - అమీర్‌పేట్ 1.25,7.35 | లక్ష్మీకళ - మూసాపేట్ 2.30pm

in cinemas TOMORROW



MUKTA A2 CINEMAS - RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
MIRAJ: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | | AAA CINEMAS AMEERPET
MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR | TIVOLI SECUNDERABAD
INDRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA | MOVIE MAX AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | SAI RAJA MUSHEERABAD

GLOBAL CINEMAS LLP



మేడారంలోని సమ్మక్క-సారలమ్మల గద్దెల ప్రాంగణంలో మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు

రెండు లక్షలకుపైగా తరలొచ్చిన భక్తులు

భక్తులతో కిటకిటలాడిన వనదేవతల సన్నిధి



ఎత్తు బంగారం సమర్పిస్తున్న చిన్నారి



జంపన్నకు దండం పెడుతున్న భక్తురాలు

మేడారం, ఫిబ్రవరి 7 : మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాజాతర ఈనెల 21నుంచి నాలుగు రోజుల పాటు జరగనుండగా ముందస్తుగా తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టల వద్ద తలనీనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని వనదేవతలకు ఎత్తుబంగారం (బెల్లం), పూలు, పండ్లు, చీరె, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు తల్లులను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. దీంతో మేడారం పరిసరాలు కిటకిటలాడాయి.



జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

ఏటా అదే తీరు..

● మేడారంలో భక్తులకు తప్పని పాట్లు ● ప్రతీ జాతరకు అవే సమస్యలు..
● నిర్వహణ పరంగానే ఏర్పాట్లు ● మౌలిక వసతులపై అధికారుల చిన్నచూపు

హనుమకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రెండేళ్లకోసారి జరిగే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరలో భక్తులకు పాట్లు తప్పడం లేదు. ప్రతీసారి కోట్లాది రూపాయల వ్యయంతో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నా.. భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు జాతర నిర్వహణపై పెడుతున్న దృష్టి.. వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం పెట్టడం లేదు. దీనితో ఎంత భారీగా ఏర్పాట్లు చేసినా.. జాతర జరిగే ఆ నాలుగు రోజులు భక్తులు జాతర ప్రాంగణంలో ఎదుర్కొనే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా దర్శనం సందర్భంగా తల్లుల గద్దెల వద్ద విపరీతమైన రద్దీలో భక్తులు పడే యాతన నరకాన్ని తలపిస్తుంది. ఒక పక్క పోలీసుల ఆంక్షలు, మరో పక్క క్యూలైన్లో విపరీతమైన ఒత్తిళ్ల మధ్య గద్దెల వద్దకు చేరుకొని అమ్మవార్లను దర్శనం చేసుకోవడం ఎంతో ప్రయాసతో కూడుకొని ఉంటుంది. ఈ పరిస్థితి చక్కదిద్దడంలో అధికారులు విఫలమవుతున్నారు.

సెంటిమెంట్‌తో ఆటలు

మేడారంలో అధికారులు భక్తుల సెంటిమెంట్‌తో ఆటలు ఆడుకోవడం పరిపాటిగా మారింది. గద్దెల వద్ద భక్తుల రద్దీని తగ్గించే పేరుతో ప్రతీ జాతరకు కొత్త ప్రతిపాదనలు తెరమీదికి తీసుకువస్తున్నారు. ఇవి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉంటున్నాయి. వారి నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడంతో చివరి నిమిషంలో విరమించుకుంటున్నారు. ఈ సారి కూడా అధికారులు ఓ కొత్త ఆలోచన చేశారు. భక్తుల బంగారాన్ని (బెల్లం) కన్వేయన్ బెల్టుద్వారా గద్దెల మీదికి చేర్చడం. కొన్ని రోజుల కిందట రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మేడారం ఏర్పాట్లపై జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులు ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి జాతరకు వచ్చిన భక్తులు తల్లులకు మొక్కులెచెల్లించుకునే క్రమంలో తమ వెంట తెచ్చుకున్న బంగారాన్ని గద్దెలపై స్వయంగా సమర్పించాలనుకుంటారు. అలా చేయడంలోనే వారు ఎంతో సంతృప్తి చెందుతారు. సాధారణ సమయాల్లో గెద్దల వద్దకు వచ్చి చీరె, సారె పసుపు, కుంకుమ, గాజులతో పాటు బెల్లం (బంగారం) స్వయంగా సమర్పిస్తారు. జాతర సమయంలో అది సాధ్యం కాదు కనుక.. గెద్దలపైకి బెల్లం ముద్దలను విసిరేస్తారు. ఇలా భక్తులు విసిరిన బెల్లంతో వనదేవతల గద్దెలు పూర్తిగా నిండిపోయి నిండుగా కనిపిస్తాయి. ఈ సందర్భంగా బెల్లం ముద్దలు తగిలి భక్తులు గాయపడడం కూడా జరుగుతుంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులు గద్దెల వద్ద నేరుగా బంగారం సమర్పించే వీలు లేకుండా బయటి నుంచి గద్దెల వరకు ఒక కన్వేయర్ బెల్టును ఏర్పాటుచేసి దానిపై బంగారాన్ని ఉంచితే అది గెద్దల వద్దకే చేరేలా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన చేశారు. దీనివల్ల జాతరలో గెద్దలపైనే భక్తులు నేరుగా బంగారాన్ని సమర్పించుకునే భాగ్యాన్ని కోల్పోతారు. ఇది ఒక రకంగా భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయడమే. పూజారులు సహజంగానే దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇలాంటి పిచ్చి ఏర్పాట్లు చేయడానికి వీలులేదని తెగేసి చెప్పారు. దీనితో ఈ ప్రతిపాదను వాయిదా వేశారు.

కౌంటర్లు ఏమయ్యాయి?

వనదేవతలకు మొక్కులు సమర్పించుకున్న తర్వాత భక్తులకు బంగారం దొరకడమే గగనమవుతుంది. గద్దెలపై ఉన్న బంగారాన్ని తీసుకోవడానికి వీలు లేకుండా చుట్టూ బారికేడ్లు ఉంటాయి. అయినా వాటిని చేధించుకొని వెళ్లి చేతికి అందినంత తీసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడం, కొంత మంది భక్తులు గాయపడడం తరుచూ జరుగుతూ ఉంటుంది. గద్దెల వద్ద ఉన్న వలంటీర్లను భక్తులు ఎంత బతిమిలాడినా బంగారాన్ని ఇవ్వడానికి నిరాకరిస్తారు. భక్తులు గద్దెలపై విసిరిన వెండి, బంగారం, నగదును ఏరుకోవడానికి పోటీ పడే వలంటీర్లు వారికి కాసింత బంగారాన్ని ఇవ్వడానికి మాత్రం నిరాకరిస్తారు. దీనితో చాలా మంది భక్తులు అమ్మవార్ల గద్దెల మీది బంగారం దొరక్క నిరాశగా వెనుదిరుగుతారు. తల్లులకు సమర్పించిన బంగారాన్ని పంచిపెట్టే వ్యవస్థ జాతరలో ఇప్పటి వరకు లేదు. ఈ అంశం ప్రతీసారి అధికారుల సమీక్షా సమావేశంలో చర్చకు వచ్చినా పట్టించుకోవడం లేదు. అయితే గతంలో భక్తులకు బంగారం పంచిపెట్టడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ ఇది ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి జాతరలో ఎన్నో పనులు చేసే అధికారులు బంగారం పంపిణీకి ఏర్పాట్లు ఎందుకు చేయరన్న భక్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రసాద కౌంటర్లను ఏర్పాటు చేసినట్లయితే గద్దెల వద్ద బంగారం కోసం భక్తులు ఎగబడే పరిస్థితి తొలగిపోతుంది. రద్దీకూడా తగ్గుతుంది.



క్యూలైన్లలో నరకం

తల్లుల దర్శనానికి క్యూలైన్లలో నిలబడే భక్తులు ప్రతీసారి నరకాన్ని చవిచూడాల్సి వస్తోంది. చాంతాడంతటి క్యూలో గంటల తరబడి వేచిచూసే భక్తులకు అక్కడ తాగడానికి కనీసం మంచినీరు కూడా దొరకదు. అనేక మెలికలు తిరిగి ఉండే ఈ క్యూలో ఒక్కసారి చిక్కుకుంటే మధ్యలో వెనక్కి తిరిగి రావడం ఏ మాత్రం కుదరదు. గద్దెల వద్దకు చేరుకునే వరకు వేచి ఉండాల్సిందే. మధ్యలో బయటకు వచ్చేందుకు దారిలేక భక్తులు అనేక అవస్థలు పడుతుంటారు. తాగడానికి మంచినీరు దొరక్క దప్పికతో గొంతు ఎండిపోయి విలవిలలాడుతూ ఉంటారు. తాగునీటిని అందించేందు క్యూలైన్ల వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాల్సి ఉన్నా అధికారులు దానిని పట్టించుకోరు. క్యూ మధ్యలో ఉన్నవారికి బయటి నుంచి తాగునీటిని అందించడం కష్టమే. ఈ దృష్ట్యా క్యూలైన్ల మధ్య పలు చోట్ల తాగునీటి నల్లాలను, లేదా నీటి డ్రమ్ములను గానీ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి వన-జన జాతర February 21-24 2024

ప్రాథమిక చికిత్స

క్యూలైన్లలో నిల్చున్నవారు అస్వస్థతకు గురైతే తక్షణం వైద్య సదుపాయం అందించే ఏర్పాట్లు కూడా చేయడం లేదు. జాతర ప్రాంగణంలో ప్రత్యేకంగా ఆస్పత్రిని, అక్కడక్కడ ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసినా క్యూలైన్ల మధ్య ఇలాంటి సౌకర్యం కల్పించడం లేదు. క్యూలైన్లలో విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. గాలి సరిగా ఆడదు. పైగా ఉక్కపోత. గంటల తరబడి వేచి ఉండడం వల్ల శారీరక అలసట. దీనితో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు అస్వస్థతకు గురికావడం తరుచూ జరుగుతుంటుంది. వారిని పద్మవ్యూహం లాంటి క్యూలైన్ నుంచి బయటకు తీసుకురావడం అంటే.. కురుక్షేత్రంలో యుద్ధం చేసినట్టే. కష్టపడి బయటకు తీసుకువచ్చేలోగా వారి ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించి మృత్యువాత పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. అందువల్ల క్యూ మధ్యలోనే అక్కడక్కడ ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

మార్గమధ్యలో దాహం.. దాహం

మేడారం జాతరకు అటవీ గ్రామాల మీదుగా వచ్చే భక్తులు మార్గమధ్యలో తాగునీటి ఇబ్బందులను తప్పడం లేదు. కమలాపూర్ క్రాస్‌రోడ్డు మీదుగా రాంపూర్, చికినెపల్లి, గొల్లబుద్దారం, దూదేకులపల్లి, బయ్యక్కపేట, మీదుగా నార్లాపూర్ నుంచి మేడారం చేరుకునే భక్తులు తాగునీటి సదుపాయం లేక మార్గ మధ్యలో దాహంతో అల్లాడిపోతుంటారు. పది నుంచి పదిహేను కిలోమీటర్ల దూరం వరకు మార్గ మధ్యలో ఎక్కడా ఆగునీటి వసతిలేక ఇబ్బందులు పడుతుంటారు. ఈ మార్గంలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చిపోతుంటారు. చేతిపంపులను ఏర్పాటు చేసినా మరమ్మతులు లేక అవి సరిగా పని చేయవు. జాతర సమీస్తున్నందు వల్ల ఈ రహదారిలో తాగునీటి వసతి కల్పించడంతోపాటు తిరుగు ప్రయాణంలో భక్తులు సేద తీరేందుకు వీలుగా తాత్కాలికంగా షెడ్లు వేయాలని భక్తులు కోరుతున్నారు.

ఎత్తుబంగారానికి ఆధార్ తప్పనిసరి

మేడారం జాతరలో ఎత్తు బంగారం సమర్పించుకునే భక్తులకు కొత్తగా ఆధార్ తిప్పలు వచ్చి పడ్డాయి. మేడారం సమక్క-సారలమ్మ జాతరలో ఎక్కువగా భక్తులు చెల్లించే మొక్కు ఎత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించుకోవడం. ఇప్పుడు ఈ మొక్కు చెల్లింపునకు ఎక్సైజ్ అధికారులు ఆధార్ లంకె పెట్టారు. ఎత్తు బంగారం కొనేవారు ఆధార్‌కార్డును తప్పని సరి చూపించాల్సిందే. లేదంటే ఎత్తుబంగారం కొనుగోనడానికి వీలు కాదు. బెల్లం అమ్మే దుకాణాల్లో ఎత్తుబంగారం కొనుగోలు చేసే భక్తులు ఆధార్‌కార్డును విధిగా చూపించాలి. ఆ కార్డులోని వివరాలను రాసుకున్న తర్వాతే వ్యాపారులు వారికి ఎత్తు బంగారం తూకం వేస్తారు. గుడుంబా తయారీని అడ్డుకునేందుకే ఈ నిబంధన పెట్టామని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

మహాలక్ష్మీ పథకం పుణ్యమా అని ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు లభించినందువల్ల ఈ సారి మేడారానికి వచ్చే మహిళల సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నారు. ఒక వేళ అదే జరిగితే ఆ మేరకు బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రతీసారి జాతరకు ఆర్టీసీ మూడు వేల బస్సులను నడుపుతుంది. బస్సుల ద్వారా సుమారు 20 లక్షల మందికిపైగా భక్తులు జాతరకు వస్తుంటారు. ఈ సారి వీరి సంఖ్య 30 లక్షలకు చేరవచ్చునని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనితో బస్సుల సంఖ్యను మరింత పెంచే విషయమై ఆలోచిస్తోంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉన్నందువల్ల గతంలో జాతరకు రావడానికి పెద్దగా ఆసక్తి చూపని మహిళలు సైతం ఈ ఉచిత వెసులుబాటు విని యోగించుకొని జాతర బాట పట్టవచ్చునని భావిస్తున్నారు. ఈ దృష్ట్యా రద్దీ పెరిగే అవకాశం ఉన్నందువల్ల మహిళల కోసం ప్రత్యేకంగా మరికొన్ని బస్సులను వేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.





మేడారం బస్‌స్టేషన్ నుంచి బస్సు దిగి వస్తున్న ప్రయాణికులు

సమన్వయంతో జాతరను విజయవంతం చేద్దాం..

జాతర నిర్వహణకు పటిష్ఠ పోలీసు బందోబస్తు : ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్



సమావేశంలో మాట్లాడుతున్న ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్

దామెర, ఫిబ్రవరి 7: ఆసియా ఖండంలోనే అతి పెద్ద మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను పోలీసు శాఖ, మీడియా సమన్వయంతో విజయవంతం చేద్దామని ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట శివారులోని ఎస్ఎస్ఆర్ హోటల్‌లో పోలీసు శాఖ, మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ హాజరై, మేడారం జాతర నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు. మహాజాతర సజావుగా సాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందనే అంశంపై ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఇందులో భాగంగా గత జాతరలో ఏవైనా ఇబ్బందులు, తలెత్తిన సమస్యలపై ఆయా దినపత్రికలు, మీడియా ఛానళ్ల ప్రతినిధులతో కాసేపు చర్చించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేడారం మహా జాతరలో మీడియా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎక్కడా కూడా ఇబ్బందులు కలుగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రతీ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఓ పార్కింగ్ సెక్టార్, ప్రతీ సెక్టార్ ఓ డీఎస్పీ స్థాయి అధికారి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తారని వివరించారు. ప్రత్యేక నిఘా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు, హెల్ప్ డెస్కులు, డ్రోన్లను వినియోగిస్తూ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గత జాతరలో 1200 ఎకరాల పార్కింగ్ స్థలానికి అదనంగా మరో 500ల ఎకరాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. పటిష్ఠమైన పోలీసు బందోబస్తు చర్యల్లో భాగంగా 14వేల మంది పోలీసులకు తోడు మరో 500 మంది సీసీఎస్ పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని వివరించారు. అలాగే జాతరకు వచ్చే వారు మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు. పోలీసు శాఖ మార్గదర్శకాలను విధిగా పాటించాలని కోరారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో వన దేవతలను దర్శించుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కాగా, మేడారం జాతరలో విధి నిర్వహణలో మీడియా ప్రతినిధులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఎస్పీ శబరీష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ.. మీడియా ప్రతినిధులకు ప్రత్యేక పాసులు కేటాయించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఆర్‌వో లక్ష్మణ్ రావు, మేడారం జాతర లైజనింగ్ ఆఫీసర్ (దుగ్గొండి సీఐ) పి.కిషన్, స్పెషల్ బ్రాంచి సీఐ కిరణ్‌కుమార్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా నిలువెత్తు బంగారం

మేడారం జాతరలో భక్తులకు వెసులుబాటు

బెల్లం డబ్బులు చెల్లిస్తే తల్లులకు సమర్పణ

పోస్టల్ ద్వారా భక్తులకు ప్రసాదం

హనుమకొండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మేడారం జాతరలో వనదేవతలకు ఆన్‌లైన్ ద్వారా బంగారం (బెల్లం) సమర్పించే వీలును ప్రభుత్వం కల్పించింది. పోస్టుద్వారా ప్రసాదాన్ని స్వీకరించే అవకాశాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు లక్షలాదిమంది భక్తులు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒరిస్సా జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా తరలివస్తారు. జాతరకు వచ్చే భక్తులు తమ ఎత్తు బంగారం (బెల్లం)తల్లులకు సమర్పించాలని మొక్కుకోవడం ఆనవాయితీ. ఎత్తుబెల్లంతో వనదేవతలకు సందర్శించుకొని మొక్కు చెల్లించుకోవడం వీలుకాని భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ వెసులుబాటు కల్పించింది. వీరి కోసం ఐటీశాఖ సహాయంతో త్రో మీసేవోర్ మొబైల్ యాప్ (టీఏపీపీ)ను రూపొందించింది. ఈయాప్ ద్వారా బెల్లాన్ని బుక్‌చేసి దేవతలకు సమర్పించవచ్చు. ఎత్తు బెల్లం ఇవ్వాలనుకునే ఒక వ్యక్తి 50 కిలోల బరువు ఉన్నాడనుకుంటే కిలోకు రూ.60 చొప్పున మొత్తం రూ.3000ను అలాగే మీసేవా చార్జీ కింద రూ.35, పోస్టల్ చార్జీల కింద రూ.100 కలిపి మొత్తం రూ.3,135 చెల్లిస్తే పోస్టల్ కొరియర్ ద్వారా బంగారం భక్తులకు అందుతుంది. మీ సేవా సెంటర్‌కు వెళ్లి మీసేవా-సిటిజన్ వెబ్‌సైట్‌ను తెరిచి లేదా మీ సేవా వెబ్‌సైట్‌లో http://tsmeesevatelangana.gov.inలో లాగిన్ అయి కూడా ఈ సేవలను పొందవచ్చు. లేదా గూగుల్ ప్లే స్టోర్ నుంచి టీఏపీపీ పోలియోను యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కూడా ఈ సేవలను పొందవచ్చు.

నాణ్యత లేని చలువ పందిళ్లు



గద్దెల వద్ద వెదురు బొంగులతో ఏర్పాటు చేస్తున్న చలువ పందిళ్లు

మేడారం, ఫిబ్రవరి 7: మేడారంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో నాణ్యత లోపించిందని తెలుస్తోంది. నాసిరకమైన వెదురు బొంగులతో ఏర్పాటు చేయడంతో ఇవి ప్రమాదకరంగా మారాయని భక్తులు భయాందోళన చెందుతున్నారు. సుబాబుల్, జామాయిల్ కర్రలను ఉపయోగించకుండా అటవీ ప్రాంతంలో ఉచితంగా లభ్యమైన వెదురు బొంగును కాంట్రాక్టర్ వాడటం సరికాదని, ఇవి విరిగిపోయే ప్రమాదం ఉందని భక్తులు అంటున్నారు.

మేడారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి..

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి



మేడారం, ఫిబ్రవరి 7: మహాజాతరను నిర్వహిస్తున్న నేపథ్యంలో మేడారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మేడారంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బుధవారం శ్రీకారం చుట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ఈనెల 15 వరకు కొనసాగనుంది. ములుగు జిల్లాకు సంబంధించిన కార్యక్రమాన్ని కలెక్టర్ మేడారం నుంచి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగింపజేయాలని అన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా కృషి చేయాలన్నారు. మేడారంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే మహాజాతరలో ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, డీఎల్‌పీవో స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

దొంగలున్నారు.. జర భద్రం



మేడారం, ఫిబ్రవరి 7: మహాజాతరకు ముందే మేడారంలో రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. 'దొంగలున్నారు జాగ్రత్త' అంటూ భక్తులను అలర్ట్ చేస్తున్నారు. గత జాతరల్లో దొంగతనాలకు పాల్పడిన పోలీసులకు చిక్కిన వారి ఫొటోలతో ఫ్లెక్సీలను రూపొందించి మేడారంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అలాగే దేవాదాయ శాఖ అధికారులు సైతం దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ మైకుల ద్వారా భక్తులను అప్రమత్తం చేస్తున్నారు.

మేడారం ట్రస్ట్ బోర్డు లేనట్టేనా?

(5వ పేజీ తరువాయి)

పునరుద్ధరణ కమిటీనో నియమించి చేతులు దులుపుకుంటారనే చర్చ సాగుతోంది.

ట్రబులే..

మేడారం మహాజాతర ట్రస్ట్‌బోర్డుకు ఉన్న అధికారాలు పునరుద్ధరణ కమిటీకి ఉండవు. ట్రస్ట్ బోర్డు జాతరకు వచ్చే అభివృద్ధి నిధులపై సమీక్షించే అధికారం ఉంది. పనుల నాణ్యతను పరిశీలించటమే కాకుండా.. కొత్త పనులు చేపట్టేలా సమీక్ష సమావేశంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తుంది. అధికారులు నిర్వహించే ప్రతీ రివ్యూలోనూ అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపైన ప్రశ్నించటం, సలహాలు, సూచనలు ఇస్తుంది. కానీ, పునరుద్ధరణ కమిటీకి ఇవేం లేవు. కేవలం జాతరను ఎలా సక్సెస్ చేయాలో మాత్రం చూస్తుంది. అభివృద్ధి పనులకు ఈ పునరుద్ధరణ కమిటీకి సంబంధం ఉండదని సమాచారం. అధికారులపై ఒత్తిడి తెచ్చి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని కోరే పరిస్థితి కూడా లేదని సమాచారం. ఓ రకంగా ఈ పునరుద్ధరణ కమిటీని ఉత్సవ కమిటీగా భావిస్తారని తెలిసింది. దీంతో మహాజాతరలో పాలకమండలి పర్యవేక్షణ లేకపోతే అభివృద్ధి నాణ్యతకు తూట్లు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మేడారం మహాజాతరలో రూ.105కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటి పర్యవేక్షణపై పునరుద్ధరణ కమిటీకి ఎలాంటి అధికారం లేకపోవటంతో నాణ్యతలోపంతో పాటు ఇతర సమస్యలపై ప్రశ్నించేది ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి



విష్ణుమన పిలిప్లెక్స్ - ఉప్పల్ 10.30,7.30 | విష్ణుమన పిక్సం - అమీర్‌పేట 10.40,4.25 | రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.35pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,4.25 | లక్ష్మీ కళామందిర్ 1.35pm | తాళ్లూరి కాంప్లెక్స్ 11.00am
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 11.00,10.50 | ఏషియన్ - 11.15,8.10 | ఏషియన్ సినిమాస్ 10.30,7.25
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.55,10.40 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.10,8.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,7.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.20pm | ఎం.పి.మాల్ - కాచిగూడ 11.30,7.50 | 11.00am
11.00,7.45 | 4.30,10.20 | 1.10pm
గలేరియా - పంజాగుట్ట 11.25,8.10 | సత్యం - కవాడిగూడ 11.30,8.00 | 10.45,4.40
ఇనార్బిట్ - హైటెక్‌సిటీ 11.00,10.50 | 2.30,8.15 | 11.15,8.10
10.30,4.15 | 2.25,7.55 | 4.45pm
11.00,7.45 | 5.35,11.05 | 4.30pm
11.15,8.10 | 12.00,5.20 | 2.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55pm | 11.00,10.30 | 1.15pm
| | 10.55,4.40

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
11.30,2.30,6.30,9.30 | ఆరాధన ఏ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి ఏ/సి - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00pm | సత్యం - కవాడిగూడ 4.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,7.30 | కూకట్‌పల్లి 4.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20pm | మల్కాజ్‌గిరి 1.50pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.20pm
గలేరియా - పంజాగుట్ట 10.50pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.05,7.20
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40pm | 7.35pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
పివిఆర్ - ముసారాంబాగ్ 4.30pm | ఏషియన్ - ఉప్పల్ 4.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm | 7.45pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm | 9.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40pm
మలక్‌పేట 2.15pm

ప్రారంభమైన పారిశుధ్య వారోత్సవాలు

పాల్గొన్న అధికారులు.. పరిశుభ్రతపై సూచనలు



కొడకండ్లలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్

కొడకండ్ల ఫిబ్రవరి 7: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కొడకండ్లలో నిర్వహించిన గ్రామసభలో అడిషినల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిసరాల శుభ్రత, పారిశుధ్యం అందరి బాధ్యత అన్నారు. గ్రామస్థులు ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను కుండీల్లోనే వేయాలని సూచించారు. వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో మొగులప్ప, ప్రత్యేక అధికారి రవీందర్, జీపీ కార్యదర్శి జి.శ్రీను, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి: జనగామ ఆర్డీవో

దేవరుప్పుల: పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలని జనగామ ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. బుధవారం పల్లె పాలన కార్యక్రమంలో భాగంగా దేవరుప్పులకు వచ్చిన ఆయన నర్సరీలో మొక్కలను పరిశీలించారు. అనంతరం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ ఈనెల 14 వరకు వారం రోజుల పాటు నిర్వహించే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. పారిశుధ్యం, ప్రభుత్వ సంస్థల సందర్శన, డ్రైడే, తాగునీరు, నర్సరీ, స్వచ్ఛభారత్ మిషన్, వాటరింగ్‌డే వంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హస్సేన్, స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వర్, కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి జీపీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రత్యేక అధికారి, ఏడీ ల్యాండ్ సర్వే కొండల్ రెడ్డి మాట్లాడారు. శ్మశాన వాటిక పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డును బాగుచేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామస్తులు ఏ సమస్య ఉన్నా లిఖితపూర్వకంగా నివేదిస్తే వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్, సుమలత, రాజు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి: డీపీవో

చిలుపూర్: గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల ఇన్‌చార్జి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) రంగాచారి కార్యదర్శులకు సూచించారు. బుధవారం చిన్నపెండ్యాల, మల్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించిన ఆయన ముందుగా రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ట్రాక్టర్ ఈఎంఐతో పాటు, జీపీ సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించడం, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. నూతనంగా నిర్మించే ఇంటి అనుమతుల విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీపాద మధుసూధన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏడవెళ్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొంగరి రవి, మాజీ ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, పంచాయతీ సెక్రటరీ పన్నీరు మధుసూధన్, బుల్లె సురేశ్, పెండెం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.


జఫర్‌గఢ్: గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జఫర్‌గఢ్ ఎంపీపీ రడపాక సుదర్శన్ కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని, తిడుగు, సాగరం, జఫర్‌గఢ్, తమ్మడపల్లి(ఐ), తదితర గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మడపల్లి(ఐ) గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ వారం రోజుల పాటు ఆయా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు, సైడు కాలువల శుభ్రత, క్లోరినేషన్, వీధుల్లో పిచ్చిమొక్కల తొలగింపు, మొక్కల సంరక్షణ, వంటి పచ్చదనం-పరిశుభ్రత పనులను పక్కాగా చేపట్టాలన్నారు. ఈ గ్రామసభల్లో స్పెషల్ ఆఫీసర్లు డాక్టర్ వి.మనోహర్, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, నాగరాజు, కార్యదర్శులు రాజేశ్వర్‌రావు, అశ్విని, మాజీ సర్పంచ్‌లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, జీపీ ఉద్యోగ సిబ్బంది. గ్రామస్థులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యంలో ప్రతిభ చూపిన చిన్నారి



రిహాన్షికి ప్రశంసాపత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 7: కూచిపూడి నృత్యంలో చిన్నారి అద్భుత ప్రతిభ కనబరిచింది. బుధవారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం, పాలకుర్తి కోదండ రామశర్మ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన కె.నరసింహమూర్తి, శ్వేతాలక్ష్మి దంపతుల ఐదేళ్ల కూతురు రిహాన్షి నృత్య ప్రదర్శన ఇచ్చింది. 41 నిమిషాల పాటు కూచిపూడి నృత్యం చేయడంతో పాటు 41 వేమన పద్యాలు చెప్పి అబ్బురపరిచింది. ఈ సందర్భంగా చిన్నారి రిహాన్షిని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ప్రశంసించి ప్రశంసాపత్రం అందించారు.



WANTED

★ హన్మకొండ, హంటర్ రోడ్‌లో గల ఇంటియందు రెండున్నర సంవత్సరాల బాబుని చూసుకోవడానికి 20-30 సం॥ వయస్సు గల స్త్రీ కావలెను. Quali : 10th ఆపైన. సెల్ : 8790568472, 9949458605

AJW-177879

WANTED DRIVERS

★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి DCM నడుపుటకు డ్రైవర్స్ కావలెను. Phone Call Timings : 11 am to 6 pm. Cont : 9396991649, 8498058893

AJW-177950

WANTED HOSPITAL STAFF

★ GNM నర్సులు, LAB Technicians అనుభవం గల వారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర॥ గార్డియన్ హాస్పిటల్, ములుగు "X" రోడ్, వరంగల్. 12 to 12 pm.

AJW-0343

WANTED TEACHERS

★ Wanted Teachers to Teach Nursery to X Class, All Subjects, Office Staff, Aayas, Driver & Attenders. Cont : Thushara High School, Circuit House Raod, HNK. Cell : 9393072377

AJW-177876

PLOT FOR SALE

★ చింతగట్టులో న్యూ రూడా ప్లాట్స్ అమ్మబడును. తక్షణమే ఇల్లు కట్టుకునే స్థలం 100% CC రోడ్డు, వాటర్, కరెంట్, డ్రైనేజి నిర్మాణం జరిగింది. సంప్ర॥ టి. రవి - 9533398666

AJW-177943

FUNCTION HALL FOR SALE

★ కాజీపేట, విష్ణుపురిలో గల 490 చ॥గ॥లలో ఓ నిర్మించబడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మిని ఫంక్షన్ హాల్ అవసర నిమిత్తం అతి తక్కువ ధరలో అమ్మబడును. సంప్ర॥ 8106016221

AJW-177881

LAND FOR LEASE

★ మడికొండ నుండి ఎల్కుర్తికి BT Road కు నేషనల్ హైవేకు దగ్గర ఉన్న 1.05 ఎకరాల ఓపెన్ ల్యాండ్ కాంపౌండ్ వాల్, 1 రూము ఉన్న ల్యాండ్ స్టాక్ యార్డ్స్, గోదాములకు, సర్వీస్ సెంటర్స్‌కు లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 7093873666

AJW-177933

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
8341725534
వరంగల్
9985406505
9985406150
జనగామ
9866431354
మహబూబాబాద్
9849814336
భూపాలపల్లి
9985401232
తొర్రూర్
9985408003
పరకాల
9985411677
నర్సంపేట
9985418040

పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ శివలింగయ్య



నెల్లుట్లలో ప్రజాపాలన మొబైల్ యాప్ వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

లింగాలఘణపురం, ఫిబ్రవరి7: జిల్లాలో జరుగుతున్న పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శానిటేషన్ కార్యక్రమాలను తూతూ మంత్రంగా కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. బుధవారం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామసభను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో పారిశుధ్యం, ఈజీఎస్ అంశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామస్థాయిలో ఈనెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలను, పారిశుధ్య సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈజీఎస్ పనులు చేస్తున్న కూలీలకు నగదు చెల్లింపులు చేపట్టేందుకు కేవైసీ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కేఆర్‌లత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్

రఘునాథపల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. ఖిలాషాపూర్‌లో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో రోడ్లను శుభ్రం చేయడం, డ్రెయినేజీ కాలువలలో పూడిక తీసి మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలన్నారు. అనంతరం పలు వీధులను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దీపక్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపిటీసీ అల్లిబిల్లి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ నూతన బ్రాంచ్ ప్రారంభం




తరిగొప్పులలో డీసీసీబీ నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు

తరిగొప్పుల, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో డీసీసీబీ నూతన బ్రాంచ్‌ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకారం బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పంట రుణాలతోపాటు గృహ రుణాలు, తనఖా రుణాలు, బంగారంపై రుణాలు అందిస్తున్నాయని అన్నారు. రైతులు, వ్యాపారులు, స్వయం సహాయక సంఘాలు నూతన బ్రాంచీలో ఖాతాలు తెరిచి డిపాజిట్లు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ జొన్నగోని అరిత సుదర్శన్ గౌడ్, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్ రెడ్డి, జుంలాల్ నాయక్, బ్రాంచ్ మేనేజర్ చొక్క గణేష్, పీఏసీఎస్ సీఈవో కొన్నె వెంకటయ్య, సిబ్బంది ప్రజ్ఞాపురం మల్లయ్య, బల్ల రాము, పీఏసీఎస్ డైరెక్టర్లు అర్జుల సుధాకర్ రెడ్డి, పాండ్యాల రమేస్, సుంకరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులొచ్చినా ఆరు గ్యారెంటీలు ఆపం

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



ధర్మకంచలో గృహిణికి జీరో కరెంటు బిల్లు అందజేస్తున్న కొమ్మూరి

జనగామ టౌన్, ఫిబ్రవరి 7: ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఆపేది లేదని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్పష్టం చేశారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని జనగామ పట్టణంలోని ధర్మకంచలో బుధవారం ప్రారంభించారు. కొమ్మూరి సమక్షంలో విద్యుత్ ఏఈ శంకర్ ఓ ఇంటికి జీరో కరెంటు బిల్లు కొట్టి పథకాన్ని అమలులోకి తెచ్చారు. అనంతరం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కొమ్మూరి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోపే 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

అసలు ఎమ్మెల్యేను నేనే..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పల్లా రాజేశ్వర్‌రెడ్డి దొంగ ఓట్లతో గెలిచారని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాన్ లోకల్ వారిని ఓటరుగా నమోదు చేయించి కుట్రలు, కుతంత్రాలతో గెలిచారని అన్నారు. నైతికంగా గెలిచింది తానేనని స్పష్టం చేశారు. అయినా తాను ప్రజల మధ్య ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వేమల్ల సత్యనారాయణరెడ్డి, కంచ రాములు, చెంచారపు బుచ్చిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, సిద్ధిరాములు, రంగు రవి, కౌన్సిలర్ రాంచందర్, బొట్ల నర్సింగరావు, మిద్దెపాక స్టాలిన్, గాదెపాక ప్రసాద్, జక్కుల అనితవేణుమాధవ్, ఎండీ.అజహర్, వి.శ్యామ్, చింతల సాయి, సాయిచరణ్, నాగిళ్ల శ్రీధర్ సాయి, గొర్రె ఉమేశ్ లావణ్య సునీల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఊతమందించేలా విద్యాబోధన

లాంచ్ షి ఎరైజ్ ప్రారంభోత్సవంలో డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 7: మహిళా సాధికారతకు ఊతమందించేలా కళాశాలలో విద్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యశ్వంతాపురం లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల (సీజేఐటీ) డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో 'లాంచ్ షి ఎరైజ్ 2.0' కార్యక్రమం ఘనంగా జరిగింది. గత నెల లో ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలకు అర్హత సాధించిన 51 మంది మహిళా విద్యార్థులకు "లాంచ్ షి ఎరైజ్ 2.0' పేరుతో ఫిజికల్ బ్యాచ్ ను ప్రారంభించారు. కార్యక్రమానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా, క్యాప్ జెమినీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వి.క్రిష్ణమూర్తి గౌరవ అతిథిగా, డైరెక్టర్ కె.వెంకటరమణ ముఖ్య వక్తగా, అతిథులుగా సూర్య ఎల్లాప్రగడ, సంధ్య చలమల, మినుకున్నత్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత సాధించిన బీటెక్ మహిళా విద్యార్థులకు 500 గంటల పాటు ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ అందిస్తారన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలకు పట్టం కట్టే విధంగా శిక్షణా తరగతులు సెంటమ్ ఫౌండేషన్ వారు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సనా ఉమీద్, ఇమ్మాన్యుయేల్, అఫ్జర్ పాషా, సంజయ్‌కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి టి.అషర్, కోఆర్డినేటర్లు సరిత, నీలిమ, సుధీర్, సందీప్, శ్రవణ్, డాలీ, మీనా, అర్చన, నాగరాజు, కళాశాల విభాగాధిపతులు ఆజామ్, సరిత పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



యాదగిరి (ఫైల్)

నర్మెట, ఫిబ్రవరి 7: మండలంలోని అమ్మాపురం గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సలేంద్ర యాదగిరి(45) అనే వ్యక్తి నూతన ఇంటిని నిర్మించుకుంటున్నాడు. ఇందుకోసం విద్యుత్‌తో నడిచే మిషన్‌తో బుధవారం ఇసుకను జాలి పడుతున్నాడు. ఇసుక కుప్ప ఎక్కువ కావడంతో గడ్డపారతో మిషన్‌ను పక్కకు జరుపుతుండగా విద్యుత్ వైరు తెగి గడ్డపారకు తగలడంతో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్సై శ్రీకాంత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన ఇటికాల బాల్‌రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడిది నిరుపేద కుటుంబం కావటంతో ఆయనతో పాటు చదువుకున్న పదో తరగతి విద్యార్థులు రూ. 50 వేలు సేకరించి బుధవారం బాల్‌రాజు కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన కూతురి వివాహానికి సైతం సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాతిరెడ్డి శశిధర్‌రెడ్డి, కనకయ్య, సత్యం, నరేష్, దశరథ, అంజయ్య, పర్శరాములు, నర్సింహులు, చంద్రశేఖర్, రాము, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా కోడూరు శివకుమార్‌గౌడ్ రూ. 5 వేలు అందించారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

● ఫోరం చైర్మన్ తిరుమలరావు



ఫిర్యాదు స్వీకరిస్తున్న ఫోరం చైర్మన్ తిరుమలరావు

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 7: సమస్యల పరిష్కరించడమే ధ్యేయంగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఫోరం చైర్‌పర్సన్ కె.తిరుమలరావు అన్నారు. బుధవారం శివునిపల్లి రైతు వేదికలో ఫోరం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలను లిఖితపూర్వకంగా చైర్మన్‌కు అందించారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వస్తోందని, వోల్టేజీలో హెచ్చుతగ్గులు సవరించాలని, కేటగిరీలను మార్చాలని, విద్యుత్ మీటర్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నియంత్రించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎక్కడైనా విద్యుత్ అధికారులు, సిబ్బంది మూలంగా వినాయోగదారులకు నష్టం జరిగితే ఉద్యోగుల జీతాల నుంచి కట్‌చేసి ఇప్పిస్తామన్నారు. వినియోగదారులు తగిన ఆధారాలతో ఫోరంకు ఫిర్యాదు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఫిర్యాదు చేసిన 45 రోజుల లోపల సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఫిర్యాదులను నేరుగా వరంగల్‌లోని సీజీఆర్ఎఫ్ కార్యాలయంలో అందించవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఫోరం బాధ్యులు ఆర్. చరణ్‌దాస్, ఎన్. నరేందర్, ఎస్ఈ వేణుమాధవ్, డీఈఈ హుస్సేన్‌నాయక్, ఏడీఏ వంశీకృష్ణ, ఏఈలు శివకుమార్, చంద్రమోహన్, రమేష్, రాంబాబు, వరుణ్, ఏఓ స్వర్ణలత, లైన్‌మెన్‌లు కాల్‌రామ్, సాయిబాబా, కృష్ణంరాజు, కొమురయ్య, సిబ్బంది ప్రణయ్, డాన్, వెంకటేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సారథ్యానికి తిరుగులేదు



సాల్వాపూర్‌లో కమిటీని అభినందిస్తున్న నేతలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 7: సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యానికి తిరుగులేదని తెలంగాణా కాంగ్రెస్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా నేతలు నల్లగోని బాలకిషన్‌గౌడ్ అన్నారు. బుధవారం సాల్వాపూర్, మన్‌షాన్‌పల్లి, లింగంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ దోపిడీని సహించలేకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. ఈ సందర్భంగా సాల్వాపూర్, మన్‌షాన్‌పల్లి, లింగంపల్లి అధ్యక్షులుగా బత్తిని వెంకటేశ్‌గౌడ్, గజ్జి సత్తయ్య, అన్నెబోయిన సత్తయ్యలతో పాటు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పాడి రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి 7: జిల్లాలో పాడి రైతులకు ఉచితంగా విద్యుత్ అందించాలని పలువురు పాడి రైతులు కోరారు. ఈమేరకు బుధవారం విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాడి పశువుల కోసం బావులు, ఇండ్ల వద్ద ఉపయోగించే యంత్రాలకు ఇటీవల విద్యుత్ అధికారులు జరిమానా విధించారని, ఇప్పటికైనా వారు తమ నిర్ణయం మార్చుకోవాలని కోరారు. వారిలో కాల్వ రాంరెడ్డి, తిరుమలరెడ్డి, రమణారెడ్డి, నీల సోమన్న, గాండ్ల రాజు, మునిగల సంపత్, శ్రీనివాస్, నీల రత్నాకర్ పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.స్వప్నరాణి



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి స్వప్నరాణి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 7: పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బాలల పరిరక్షణ జిల్లా అధికారి బి.స్వప్నరాణి సూచించారు. బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం ఆమె తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు బడి మానేయకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. లేదంటే పిల్లలు దురలవాట్లకు బానిసలుగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని అన్నారు. బాలలకు సమస్యలు ఎదురయితే 1098 చిల్డ్రన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. బతుకుదెరువు కోసం వలస వెళ్లే కుటుంబాలను గుర్తించి వారి పిల్లలను ప్రతీ రోజు పాఠశాలకు పంపించాలని అంగన్‌వాడి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, ప్రధానోపాధ్యాయుడు ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు జంపయ్య, పాష, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, కవిత, రేణుక, రాజమణి, అరుణ పాల్గొన్నారు.

ఫ్రీ విద్యుత్‌కు డేటాను సేకరించాలి

ఎన్‌పీడీసీఎల్ సీజీఎం సదర్‌లాల్



వనపర్తిలో గృహజ్యోతి వివరాలను సేకరిస్తున్న సదర్‌లాల్

లింగాలఘణపురం, ఫిబ్రవరి7: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లోని 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేసేందుకు అవసరమైన క్షేత్రస్థాయి డేటాను ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు ఈనెల 15లోగా సేకరించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సదర్‌లాల్ సూచించారు. బుధవారం ఆయన వనపర్తి గ్రామంలో పలు గృహాలను సందర్శించి గృహవిద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. ప్రతీ వినియోగదారుడు ప్రజాపాలన దరఖాస్తులో పేర్కొన్న అంశాలపై పూర్తి వివరాలను తమ సిబ్బందికి అందజేయాలని కోరారు. ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఫోన్ నెంబర్లతో పాటు సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. సీజీఎం వెంట ఏఈ (ఆపరేషన్స్) శంకరయ్య, లైన్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనర్సింహ్మస్వామి, సిబ్బంది నవీన్‌రెడ్డి, సురేశ్, మహేందర్‌రెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

బహుజనయోధుడు సర్వాయి పాపన్న



పాలకుర్తిలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి 7: బహుజనుల విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. బుధవారం ఆయన స్థానిక సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ జనహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గీత కార్మికులను గుర్తించిందని, హైదరాబాద్ నడిఒడ్డున కోకాపేట ప్రాంతంలో ఆత్మగౌరవ భవనాలు నిర్మించిందని, అదేవిధంగా గౌడన్నలుకు రూ.5లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో గీత కార్మికులకోసం తన సొంత డబ్బులు వెచ్చించి గిరక తాటి మొక్కలు తీసుకొచ్చి పంపిణీ చేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎలికట్టె విజయ్‌కుమార్, మూల వెంకటేశ్వర్లు, గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, ఉప్పలయ్య, వెంకన్న, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.

భారీగా సీఐల బదిలీలు

కమిషనరేట్ పరిధిలో 29 మంది ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 7: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 29 మంది సీఐలను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ పొందిన వారు ఒకటి, రెండు రోజుల్లో విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు.

పేరు	ప్రస్తుతం	బదిలీ ఐన ప్రదేశం
పి. మల్లయ్య	పీసీఆర్ వరంగల్	మిల్స్‌కాలనీ
టి. గోపి	హసన్‌పర్తి	మట్టెవాడ
ఎన్. వెంకటేశ్వర్లు	మట్టెవాడ	ఎస్‌బీ వరంగల్
వై. సతీష్	మహబూబాబాద్	హనుమకొండ
ఎన్. కరుణాకర్	హనుమకొండ	టాస్క్‌ఫోర్స్ వరంగల్
ఎన్. చంద్రమోహన్	సీసీఆర్‌బీ	నెక్కొండ సర్కిల్
ఇ. శ్రీనివాస్	మహబూబాబాద్	నర్సంపేట రూరల్
పి. కిషన్	నర్సంపేట రూరల్	ఏనుమాముల
ఎ. మహేందర్	ఏనుమాముల	ఎస్‌బీ వరంగల్
డి. రమణమూర్తి	మల్టీజోన్	నర్సంపేట టౌన్
జె. సురేష్	వీఆర్ వరంగల్	హసన్‌పర్తి
జి. సూర్యప్రకాశ్	భూపాలపలి	వర్ధన్నపేట
డి. ప్రతాప్	నిజామాబాద్	మడికొండ
జి. వేణు	మడికొండ	టాస్క్‌ఫోర్స్
ఎం. రవికుమార్	మల్టీజోన్	మామునూరు
వి. క్రాంతికుమార్	మామునూరు	ఎస్‌బీ వరంగల్
ముస్కు రాజు	రామగుండం	స్టేషన్ ఘన్‌పూర్
డి. విశ్వేశ్వర్	పాలకుర్తి	ధర్మసాగర్
కె. శ్రీధర్‌రావు	ధర్మసాగర్	మహిళా పీఎస్-1
ఎల్. రఘు	మల్టీ జోన్	జనగామ
ఇ. శ్రీనివాస్	జనగామ	రఘునాథ్‌పల్లి
ఎ. శ్రీనివాస్‌రెడ్డి	రఘునాథ్‌పల్లి	ఐటీ సెల్ వరంగల్
ఆర్. సంతోష్	ఐటీ సెల్ వరంగల్	ఆత్మకూరు
డి. రవిరాజు	ఆత్మకూరు	వీఆర్ వరంగల్
ఎం. అబ్బయ్య	కేయూ	పరకాల
జి. బాబులాల్	టాస్క్‌ఫోర్స్	గీసుగొండ
కె. శ్రీధర్	ఎస్‌బీ వరంగల్	వరంగల్ ట్రాఫిక్
వి. చేరాలు	సిద్దిపేట	వీఆర్ వరంగల్
జి. మహేందర్‌రెడ్డి	మల్టీజోన్	వీఆర్ వరంగల్

మల్టీ జోన్ ఐజీకి పలువురి అటాచ్

వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలో పనిచేస్తున్న 13 మంది ఇన్‌స్పెక్టర్లను హైదరాబాద్ మల్టీ జోన్-1 ఐజీకి అటాచ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. పి.వెంకన్న- వరంగల్ ట్రాఫిక్, ఎస్.శ్రీనివాస్- వర్ధన్నపేట, బి.హతిరాం- నెక్కొండ, సార్ల రవికుమార్- నర్సంపేట, సార్ల రాజు- కాజీపేట, టి.సురేష్- మిల్స్‌కాలనీ, కంప రవీందర్- వీఆర్ వరంగల్, ఎ. శ్రీనివాస్- పర్వతగిరి, కె.రామకృష్ణ- గీసుగొండ, కె.సూర్యప్రసాద్- మహిళా పీఎస్-1, జె. వెంకటరత్నం- పరకాల, సట్ల రాజు- స్టేషన్‌ఘన్‌పూర్, పి.దేవేందర్- వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లను హైదరాబాద్‌లో రిపోర్టు చేయాలని సీపీ ఆదేశించారు.